

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
మంగళవారం| 12 ఆగస్టు 2025
పేజీలు 8


# శ్రీ రాఘవేంద్రస్వామి 354 ఆరాధనోత్సవాల ఆహ్వానం

"పూజ్యాయ రాఘవేంద్రాయ సత్యధర్మ రతాయచ భజతాం కల్పవృక్షాయ నమతాం కామధేనువే"




శ్రీరాఘవేంద్ర స్వామి 354వ సప్తరాత్రోత్సవాల సందర్భంగా శ్రీ గురు రాఘవేంద్ర స్వాముల భక్తులకు, రాజకీయ నాయకులకు, అధికారులకు, అనధికారులకు, ప్రజలకు శ్రీ గురు రాయలు వారి కృపాకటాక్షాలు సంపూర్ణంగా లభించి అందరూ సుభిక్షంగా ఉండాలని, నిత్యశ్రామిక రైతుల కష్టాలు తీరి పాడి పంటలతో సంతోషంగా ఈ ఏడాది ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ..




శ్రీ సుభుదేంద్రతీర్థులు స్వామిజీ గారు
శ్రీ మఠం పీఠాధిపతులు, మంత్రాలయం

శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అధికారులు :-

- ఎల్. మాధవశెట్టి ( ఏఏఓ )
- ఎస్.కే శ్రీనివాస రావు ( మేనేజర్)
- వెంకటేష్ జోషి ( మేనేజర్)
- సురేష్ కొల్హాపురి ( మేనేజర్ )
- ఐపీ నరసింహా మూర్తి ( సిఆర్ఓ )
- హోస్నల్లి వ్యాసరాజ చార్ ( పిఆర్ఓ )

ఆహ్వానించువారు..
శ్రీ రాఘవేంద్రస్వామి మఠం,
మంత్రాలయం, కర్నూలు జిల్లా .



అలంకరణలో మంత్రాలయం, మాడవీధులలో మహారథం

సూర్య www.suryaa.com



# ఉమ్మడి జిల్లాలో పోటెత్తిన వర్షం

(మొదటి పేజీ తరువాయి)

బండిఆత్మకూరులో 94.4, గడివేములలో 68.6, మిద్దూరులో 68.4, ఆత్మకూరులో 52.8, పగిద్యాలలో 46.8, మహానందిలో 40.4, కోవెలకుంట్లలో 29.8, పాణ్యంలో 28.2, శిరివెళ్ళలో 28.8, నంద్యాల అర్బన్‌లో 24.8, చాగలమర్రిలో 22, బనగానపల్లెలో 19, ఉయ్యాలవాడలో 17.6, డోన్‌లో 16, నంద్యాల రూరల్‌లో 14.6, రుద్రవరంలో 13.8, బేతంచెర్లలో 13.2, ఆళ్ళగడ్డలో 12, దొర్నిపాడులో 8.6, గోస్పాడులో 7.6, ప్యాపిలిలో 6.6, కోలిమిగుండ్లలో 5.4, సంజామలలో 5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా, శ్రీశైలంలో వర్షపాతం నమోదు కాలేదు. నంద్యాల జిల్లా కేంద్రం నుంచి ప్రవహిస్తున్న కుందూకు నిప్పులవాగు నుంచి నీటి విడుదలను నిలిపి వేశారు. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా నిప్పుల వాగు నుంచి 5 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. నల్లమలలో భారీ వర్షపాతం నమోదు కాగా, ముందు జాగ్రత్తగా నీటి విడుదలను నిలిపి వేశారు. హంద్రినీవా నుంచి సుమారు 3 వేల క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి చేరుతున్నట్లు అధికార యంత్రాంగం చెబుతుంది. నంద్యాల జిల్లా కేంద్రంలో హరిజనవాడలో చామకాల్వ పోటెత్తింది. మిద్దూరులో చెరువుకు గండి పడింది. బండిఆత్మకూరు మండలం సంతజూటూరు వద్ద కెసి కెనాల్ సమీపంలోని ఎరుకల కాలనీలోకి వర్షపు నీరు వచ్చింది చేరింది. ఆ ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. నంద్యాల కేంద్రంలోని హరిజన వాడ వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భీమవరంలో కుందూ పరివాహక ప్రాంతాలలోని పంటలు నీటమునిగాయి. మరో రెండురోజుల పాటు వర్ష సూచన ఉండటంతో అధికార యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ఆయా జిల్లాల్లో ప్రత్యేక సెల్స్‌ను ఏర్పాటు చేశారు.

# శ్రీశైలం డ్యాంకు భారీగా వరద

(మొదటి పేజీ తరువాయి)

క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా..నీటి ఆవిరి రూపంలో 206 క్యూసెక్కుల నీరు ఆవిరి అయింది.గడచిన 24 గంటల వ్యవధిలో కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 30,628 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 15.049 మిలియన్ యూనిట్లు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 39,194 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 16.626 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.విద్యుత్ ఉత్పత్తి అనంతరం వాటి ఆ నీటిని నాగార్జున సాగర్ కు విడుదల చేశారు.అలాగే ప్రస్తుతం రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 66,202 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.వస్తున్న ఇన్ ఫ్లో ఆధారంగా రెండు మూడు రోజుల్లో శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తే అవకాశం ఉంది.ఇదే వరద నీరు కొనసాగుతూ డ్యాం నీటిమట్టం 883 అడుగులు దాటితే డ్యామ్ గేట్లను ఎత్తి నాగార్జునసాగర్కు నీటి విడుదల ప్రారంభిస్తారు.

## శాశ్వత వినాయకఘాట్ ఏర్పాటుపై దృష్టి సారించండి

### ఎమ్మెల్యే కోట్లను కోరిన గణేష్ ఉత్సవ కమిటీ



ఎమ్మెల్యే కోట్లను కలిసి డోన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

**డోన్, మేజర్‌న్యూస్‌:** వినాయక ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని శాశ్వత వినాయక ఘాట్ నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని డోన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవాల గురించి, శాశ్వత వినాయక ఘాట్ నిర్మాణం గురించి ఎమ్మెల్యే కోట్లతో సభ్యులు చర్చించారు. అందుకు ఎమ్మెల్యే కోట్ల సుముఖం తెలపడంతో సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోట్రికే వెంకటఫణిరాజు, కార్యనిర్వాహణ అధ్యక్షులు సంధు వెంకటరమణ, ఉపాధ్యక్షులు ఆంజనేయగౌడ్, కృష్ణారావు, విశ్వహిందూపరిషత్ నాయకులు పోస్టు తిమ్మారెడ్డి, ఈశ్వర్‌నాయుడు, జె.శ్రీనివాసులు, విహెచ్‌పి శ్రీరామ్, దుర్గం అంబికేశ్వర్, సముద్రాల ప్రసాద్, ఉషారాణిలు పాల్గొన్నారు.

# మద్దిగుండం చెరువుకు గండి..



చెరువు కోతకు గురి కావడంతో నీట మునిగిన పొలాలు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జలకనూరు సుంకేసుల కాజీపేట గ్రామాల మధ్య వుండే మద్దిగుండం చెరువుకు గండి పడింది. ఆదివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి మద్దిగుండం చెరువు నిండి చెరువు ఎడమవైపుకు గండి పడింది. దీంతో వర్షపు నీరు సమీప వ్యవసాయ పొలాల మీదుగా వృధాగా పోతుంది.విషయం తెలుసుకున్న ఆ గ్రామ నాయకులు అధికారులు పరిశీలించారు. వెంటనే రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి చెరువు గండి పడిన విషయమై సమాచారమిచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్వో శ్రీనివాసులు మద్ది గుండం చెరువును పరిశీలించారు. మద్ది గుండం మరమ్మతులు చేయకపోవడంతో గండి పడి నీరు వృధాగా పోతుందని రైతులు ఎమ్మార్వో ముందు వాపోతున్నారు. చెరువు నిండితే జలకనూరు సుంకేసుల చింతలపల్లి కాజీపేట గ్రామాల రైతులకు కాలువ ద్వారా 2800 ఎకరాలలోపంటలు పండించుకునే వారని, వృధాగా నీరు పోవడంతో ఖరీఫ్, రబి సీజన్లకు రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. సమీప వ్యవసాయ పొలాల్లోని బోరు బావులలో నీటి మట్టంపెరిగి, సేద్యానికి ఉపయోగకరంగా ఉంటుంది. కానీ చెరువుకు గండి పడటంతో నీరు అంతా వృధాగా పోతుండటంతో రైతులు ఆవేదన చెందు తున్నారు. చెరువు త్వరగా మరమ్మతులు చేపట్టడానికి జెసిబిని రైతుల పిలిపించారు. కానీ తూము దగ్గరికి వెళ్లి పనిచేయడానికి వీలు కావడం లేదని రైతులు వాపోయారు.రానున్న రోజుల్లో చెరువు నీరు నిల్వ ఉండకపోతే రైతులకు ఇబ్బందులు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత నీటి పారుదలశాఖ,డిఈ బసవరాజు ఏఈలు శివ, మస్తాన్ వలి తదితరఅధికారులు పర్యవేక్షించారు. మద్దిగుం డంచెరువుకు పడిన గండిని పూడ్చాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.ఈ సందర్భంగా అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కోవెలకుంట్లలో భారీ వర్షం



బస్టాండ్‌లో నిలిచిన వర్షపు నీరు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలో ఆదివారం రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి కోవెలకుంట్లలోని బస్టాండ్, పలు లోతట్టు ప్రాంతాలలో నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బస్టాండ్‌లో వర్షపు నీరు ఎక్కువ చేరడంతో డిపో ముందు భాగంలో నీరు అధికంగా చేరి ప్రయాణీకులు బస్సులు ఎక్కేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బస్టాండ్ ఇన్ గేట్‌లో నీరు అధికంగా ఉండటంతో బస్సులు లోపలికి వచ్చేందుకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్టాండ్‌లో వర్షపు నీరు చేరడంతో ప్రయాణీకులు బస్టాండ్‌లోకి వచ్చేందుకు అవస్థలు పడాల్సి వచ్చింది. చిన్నపాటి వర్షం కురిసిన అధిక శాతం వర్షపు నీరు బస్టాండ్ ప్రాంతాన్ని చుట్టు ముట్టుతుండటంతో ప్రయాణీకులకు అగచాట్లు తప్పడంలేదు. ఆదాయంపై ఉన్న శ్రద్ధ ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు శ్రద్ధ చూపడంలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వల్లంపాడు- లింగాల గ్రామాల మధ్య చిన్నవంతెవాగు వరద నీటితో పాటు కుందూ పొంగి ప్రవహిస్తుండటంతో అధిక సంఖ్యలో నీరు చేరి రెండు గ్రామాలమధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కోవెలకుంట్ల నుంచి వల్లంపాడు - లింగాల మధ్య నంద్యాలకు వెళ్ళే ఆర్టీసీ బస్సు కూడా నిలిచిపోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. గత వారం రోజుల నుంచి కుందూనది ఉధృతంగా ప్రహిస్తుండటంతో కుందూ వెంట పంట పొలాలు నీటిలో మునిగిపోవడంతో రైతులు తీవ్ర నష్టపోయారు. కుందూ తీర ప్రాంతాలైన వల్లంపాడు, పెద్దకొప్పెర్ల, చిన్న కొప్పెర్ల, కలుగోట్ల, జ్వాలదరాశి, పొట్టిపాడు, కంపమళ్ళ గ్రామాలకు సంబంధించిన కుందూనీరు పొలాల్లో ప్రవహించడంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వేంపెంట సొసైటీ అధ్యక్షుడిగా లక్ష్మీ కాంత్ రెడ్డి

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని వేంపెంట సొసైటీ కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడిగా అదే గ్రామానికి చెందిన లక్ష్మీ కాంతరెడ్డిని అధ్యక్షుడిగా కూటమి అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఆయన నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మండ్ర శివానందరెడ్డికి నందికొట్కూరు శాసన సభ్యుడు గిత్త జయ సూర్యకు ధన్యవాదాలు తెలిపారు. తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతులకు అందుబాటులో ఉండి వారికి పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు.



# బండిఆత్మకూరు మండలంలో కుండపోత

(మొదటి పేజీ తరువాయి)

గత వారం రోజుల నుంచి వరి నాట్లు మొదలుపెట్టారు. అయితే వరుణ దేవుడు ఆదివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తుండటంతో పంట పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. వేల రూపాయలు ఖర్చు చేసి వరి నాట్లు వేశామని తుఫాను ప్రభావంతో తమకు ఆర్థిక నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మండల పరిధిలో కుందూ నది, కెసి కెనాల్ కాలువలు ప్రవహిస్తున్నాయి. తుఫాను ప్రభావం కారణంగా కుందూ నది పరివాహక పంట పొలాలన్నీ నీటమునిగాయి. అంతే కాకుండా కెసి కెనాల్ కాలువ తూముల ద్వారా నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుంది. తుఫాను ప్రభావం కారణంగా మండల కేంద్రమైన బండిఆత్మకూరు మజారా గ్రామమైన ఎరుకల కాలనీలో దాదాపు 20 గుడిసెలు నీటమునిగాయి. నిత్యావసర సరుకులు అన్నీ నీటమునగడంతో తినడానికి ఆహారం లేక ఇబ్బందిగా తయారైంది. పిల్లలు, వృద్ధులతో ఎరుకల కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు.జిల్లా ఉన్నతాధికారులు తమపై దయ ఉంచి తమ సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్యలుచేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.



శింగవరం గ్రామం వద్ద నీట మునిగిన వరి పంట



గుడిసెను చుట్టుముట్టిన వరద నీరు



పెద్దదేవళాపురం గ్రామం వద్ద నీట మునిగిన వరి పంట సాగు

**ఆపదలో ఉన్న వారికి అండగా సూర్య దినపత్రిక :** ఆదివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా మండల కేంద్రమైన బండిఆత్మకూరు మజారా గ్రామమైన ఎరుకల కాలనీలో దాదాపు 20 నుంచి 30 కుటుంబాలకు చెందిన గుడిసెల్లోకి నీరు చేరి ఆహార వస్తువులు, నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి, దుస్తువులు తడిసి ముద్దయ్యాయి. విషయం తెలుసుకున్న బండిఆత్మకూరు సూర్య దినపత్రిక ప్రతినిధి చంద్రబాబు, మరో దినపత్రిక ప్రతినిధి కలిసి ఎరుకల కాలనీవాసులకు సోమవారం రెండు పూటల భోజన వసతి కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేయడమే కాకుండా ఆపదలో ఉన్న వారికి మేమున్నామంటూ అండగా నిలుస్తుండటం పట్ల సూర్య దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు తెలియజేశారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం | 12 ఆగస్టు 2025

పేజీలు 8


- నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు
- కుందూ వెంట పంట పొలాలు జలమయం
- ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ,చామకాల్వ
- హంద్రీనీవా నుండి శ్రీశైలానికి భారీగా వరదనీరు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న అధికార యంత్రాంగం
- నదీ పరివాహక ప్రాంతాల వెంట పోలీసు గస్తీ
- మరో రెండు రోజుల పాటు వర్ష సూచన



జలమయమైన హరిజనవాడ



మిడ్తూరు మండలంలో చెరువు కోతకు గురి కావడంతో నీట మునిగిన పొలాలు



కెసి కెనాల్‌లో గుర్రపు డెక్క

# ఉమ్మడి జిల్లాలో పోటెత్తిన వర్షం



పొంగి పోర్లుతున్న మద్దిలేరు



నంద్యాలలో ఇది పరిస్థితి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో వర్షం పోటెత్తింది. నది పరివాహక ప్రాంతాలలో పంట పొలాలు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. కర్నూలు జిల్లాలో హంద్రినివానంద్యాల జిల్లాలో కుందూ, చామకాల్వలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. నది పరివాహక ప్రాంతాల వెంట పోలీసు గస్తీని ఏర్పాటు చేశారు. మరో రెండు రోజుల పాటు వర్షం సూచన ప్రకటించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగాలు సూచిస్తున్నాయి. ఆదివారం రాత్రి ఉమ్మడి కర్నూలు జిల్లాలో కురిసిన భారీ వర్షానికి నదులు పొంగి పోర్లుతున్నాయి. హంద్రినివా నుంచి శ్రీశైలానికి భారీగా వరద నీరు చేరుతుంది. నదుల వెంటపంట పొలా లు జలమయం కావడం తో అన్నదాత పై తీవ్ర ప్రభావం కనిపిస్తుంది. నంద్యాల జిల్లాలో గత రాత్రి 1175 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా నందికొట్కూరులో 131.4, అవుకులో అత్యల్పంగా 1.6మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.వెలుగోడులో 118.2, పాములపాడులో 96.8, జూపాడుబంగ్లా,కొత్తపల్లిలో 94.8,

మిగతా 2లో

## శ్రీశైలం డ్యాంకు భారీగా వరద

- త్వరలో డ్యాం గేట్లు ఎత్తే అవకాశం..?
- ఇన్ ఫ్లో 2,13,989 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 66,202 క్యూసెక్కులు
- 881.8 అడుగులకు చేరిన నీటిమట్టం



శ్రీశైలం డ్యాంలో నీటి దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం డ్యాంకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల గేట్ల ద్వారా 1,06,215 క్యూసెక్కులు,విద్యుత్ ఉత్పత్తి ద్వారా 30,422 క్యూసెక్కులు, సుంకేసుల ప్రాజెక్టు ద్వారా 67,312 క్యూసెక్కులు,హంద్రీ నుంచి 10,040 క్యూసెక్కులు మొత్తంగా 2,13,989 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలానికి చేరింది.జలాశయంపూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు.కాగా ప్రస్తుతం 881.80 అడుగులు,నీటి నిల్వ సామర్థ్యం 197.1920 టీఎంసీలుగా నమోదైంది. జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 32 వేల క్యూసెక్కులు, హెచ్ఎన్ఎస్ఎస్‌కు 2,818 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,160

మిగతా 2లో

## మద్దిగుండం చెరువుకు గండి..

- రెండు గ్రామాల రైతుల ఆశలు గల్లంతు
- అధికారుల పర్యవేక్షణ లోపం..
- చెరువుకు గండి పడడంతో రైతులు ఆవేదన

2లో

మద్దిగుండం చెరువుకు గండి పడిన దృశ్యం



## కోవెలకుంట్లలో భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- కుందూ వెంట నీట మునిగిన పంటపొలాలు

2లో



వల్లంపాడు - లింగాల మధ్య రోడ్డుపై వరద నీరు

## బండిఆత్మకూరు మండలంలో కుండపోత

- పొంగిపొర్లిన వాగులు,వంకలు
- వందలాది ఎకరాల్లో వరి పంట నీటిపాలు
- ఎరుకల కాలనీలో ఇళ్లల్లోకి చేరిన నీరు
- నిత్యావసర సరుకులన్నీ నీటిపాలు

**బండిఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆదివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి బండిఆత్మకూరు మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లాయి. మండలంలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయంగా మారాయి. మండలంలోని రైతులందరూ గత

మిగతా 2లో



ఎరుకల కాలనీలో ఇంట్లోకి చేరిన వరద నీరు



మంత్రాలయం, (ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి) : మద్వమతాధీసులు శ్రీ రాఘవేంద్రస్వాములు నిజ బృందావనం వెలసిన మంత్రాలయంలో శ్రీ స్వాములవారి 354వ సప్తరాత్రోత్సవాల్లో ముఖ్యమైన పర్వదినం మద్యారాధన.. సోమవారం శ్రీ మఠం పీఠాదిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు స్వామి వారి మూల బృందావనానికి విశేష పంచామృతాభిషేకం గావించారు. ఈ సందర్భంగా శ్రీ మఠంకు లక్షల్లో తరలివచ్చిన భక్తులకు వేద మంత్రోచ్చారణ ఎంతో అహ్లాదన్ని , ఆనందాన్ని పంచిపెట్టింది. ఉత్సవమూర్తిగా శ్రీ రాయలు వారు స్వర్ణ రథోత్సవంపై ఆశీనులు కాగా భక్తజనం గోవిందనామస్మరణతో తుంగభద్రమ్మ ఓలలు ఆడింది.. నవ మంత్రలయం వీదులన్నీ భక్తజనంద్రంతో కిక్కిరిసింది.. ద్వైతసిద్దంతాన్ని మద్వాచార్యులతో బోదన అందుకున్న రాఘవేంద్రులు మంత్రాలయంలో కొలువై భక్తుల ఇలవేల్పుగా కోరిన కోర్కెలు తీర్చే గురుదేవుడిగా బాసిల్లుతున్నారని శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు భక్తులకు వివరించారు.

# రాఘవేంద్రుని దివ్యనామం..
# భూలోక మధురకావ్యం

- మద్యారాధనలో .. మంత్రాలయం
- మద్వమతాధిపతి శ్రీ రాఘవేంద్ర స్వామికి విశేష పంచామృతాభిషేకం
- స్వర్ణరథోత్సవంపై దర్శనం అందించిన గురు రాయలు
- కనులపండుగను ముందుంచిన భక్తజనం
- హరి నామస్మరణతో శ్రీమఠం శోభితం
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
- మంత్రాలయం వీధులన్నీ భక్తజనసంద్రం





మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వాముల సప్త రాత్రోత్సవాల్లో బాగంగా సోమవారం శ్రీ మఠం భక్తులతో కిటకిటలాడింది.. శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్ధలు చేతులమీదుగా విశేష పంచామృతాభిషేకం గావించారు .. ఈ ఉత్సవంలో శ్రీ మఠం భక్తుల హృద యాలలో అలా శ్రీహరినామం ప్రజ్వరిల్లిం ది.. శ్రీ మఠంలో ముందుగా శ్రీ మూలా రా ములకు విశిష్ట పూజలు జరిపిన పిదప పీఠాదిపతులు రాయలువారి ఉత్సవ విగ్ర హాన్ని భక్తులకు కనువిందు చేసేలా ఆలయ ప్రాంగణంలో స్వర్ణరథోత్సంపై ఊరేగింపు చేపట్టారు.. హరి హరి మహాదేవా ప్రహ ్లాద వర్దనా.. గురురాఘవేంద్రస్వామి రక్ష మాం అంటూ భక్తుల హరి హరి ధ్వనులతో శ్రీమఠం మారుమ్రోగింది. బంగారు పల్లకీ సేవలో స్వాముల వారి బృందావనం ప్రతిమను శ్రీ మఠం ప్రాంగణంలో భక్తులకు దర్శన బాగ్యం కలిపించారు. మహాజన భక్త జనసందో వాంలో మద్యారాధన కార్యక్రమం ఏంతో వైభవోపేతంగా శ్రీ మఠం పీఠాధిపతులు, అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో శ్రీ మఠం మేనేజర్లు శ్రీనివాసరావు, వెంకటేష్ జోష్, సురేష్ కొల్హాపురి, ఏఏఓ మాదవ శెట్టి , అసిస్టెంట్ మేనేజర్ ఐపి నం సింహామూర్తి, అడిషనల్ పిఆర్ఓ వ్యాస రా జాచార్, ద్వారపాలక ఆనంద, ఎల్‌పి స్వా మి, ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**ఆలరించిన నృత్యప్రదర్వనలు..**
**గీతాలపణలు కచేరీలు :**

శ్రీ రాయలు వారి 354వ సప్తరాత్రోత్సవా ల్లో బాగంగా మద్యారాధన సందర్భంగా ఉదయం నుండి రంగమండపంనందు కళాకారుల నృత్యాలు, కచేరీలు, గీతాలపణలు ఎంతగానో భక్తులను మంత్ర ముగ్దులను చే శాయి..

**సప్తరాత్రోత్సవాలకు భద్రత కట్టుదిట్టం.. 320 మంది పోలీస్ సిబ్బంది :**
మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వాముల 354వ సప్తరాత్రోత్సవాలకు జిల్లా పోలీస్ బాస్ విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు భద్రతను కట్టుదిట్టం చేస్తున్నాం అని ఎమ్మిగనూరు, కర్నూలు, పత్తికొండ డీఎస్పి లు బార్గవి, బాబుప్రసాద్, వెంకటస్వామిలు పేర్కొన్నారు. ఆరాధ నోత్సవాల్లో శ్రీ మఠం సందర్శించారు. శ్రీ మఠంలోని పరిసరాల ను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ జరిగే ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు జరుగుకుండా గట్టి చర్యలు తీపుకుంటునట్టు విలేఖర్లకు వె ల్లడించారు. మొత్తంపై మంత్రాలయం సిఐ రామాం జినేయులు తోపాటు మరో 12 మంది సిఐలు, మంత్రాలయం ఎస్సై శివాంజల్ తోపాటు 25 మంది ఎస్ఐలు భందోబ స్తులో ఉంటారని వీరితో పాటు దాదాపు 300 మంది పోలీస్ సిబ్బంది ఉత్సవాలు పూర్తి అయ్యేంత వరకు కొనసాగుతా రన్నారు. భక్తుల సౌకర్యార్థం తుంగబద్ర నది దగ్గర కూడా పోలీస్ హెచ్చరికలు కొనసాగించడం జరుగుతుందన్నారు . అనంతరం వారు శ్రీ రాఘవేంద్ర స్వాముల మూల బృందావనాన్ని ద ర్శించుకున్నారు.

**శ్రీ రాఘవేంద్రుల జీవిత వృత్తాంతం :**

మూలారూపం:– శంకు, కర్ణ
అవతారాలు :– ప్రహల్లాద రాజులు, బాహ్లీకరాజులు, వ్యాసరాయలు
ఇంటితనం :– పౌష్టిక వంశం, బిగముద్ర
గోత్రం :– గౌతమి
ముత్తాత పేరు :– శ్రీ కృష్ణ భట్
తాతపేరు :– కనకాచల భట్
తండ్రి పేరు :– తిమ్మన భట్
తల్లిపేరు :– గోపికాంబ
అక్కపేరు:– వెంకటాంబ
అన్నపేరు:– గురురాజాచార్
రాఘవేంద్రుల జననం:– క్రీ.శ 1595 సంవత్సరం, మన్మదనామ సంవత్సరం, పాల్గొన శద్ద సప్తమి , గురువారం
జన్మనక్షత్రం:– మృగ శిర
జన్మస్థలం:=భువనగిరి, తమిళనాడు
అసలుపేరు:– వెంకటనాథుడు
బాల్యంలో అక్షరాభ్యాసం :– 1557
నాహీనలాంబ
ప్రాధమిక గురువులు:– శ్రీ లక్ష్మినరసింహాచార్
ఉపనయనం :– క్రీ శ 1602 శుభకృత సంవత్సరం
ఉన్నత విద్యాభ్యాసం :– శ్రీ సుదీంద్రతీర్థుల దగ్గర ( కుంభకోనం)
వివాహం :– క్రీ శ 1614 ఏడాదిలో అనందనామ సంవత్సరం
బార్యనామం:– సరస్వతీ బాయి,
పూర్వాశ్రమధి పుత్రులు:– శ్రీ లక్ష్మినారాయణ ఆచార్
సన్యాసిగా అయ్యె సమయంలో చదువులతల్లి సరస్వతీ దేవి స్వప్నంలో సూచన
సన్యాసిగా స్వీకారం:– క్రీ శ 1621 దుర్ముఖి నామసంపాల్గొన మాసం లో
ఆశ్రమంలో పేరు:– శ్రీ రాఘవేంద్రతీర్థులుగా
ఆశ్రమంలో గురువు :– శ్రీ సుదీంద్ర తీర్థులు
గ్రందాలు రచన :– శ్రీ మాన్య సుధా పరిమళ 48 గ్రందాలు
ఆశ్రమంలో శిష్యులు :– శ్రీ యోగీంద్ర తీర్థులు,
బృందావన ప్రవేశం:– క్రీ శ. 1671 విరోధి నామ సంవత్సరంలో శ్రావణ బహుళ విదియ( శుక్రవారం)
బృందావన స్థలం.. మంత్రాలయం ( నాటి మంచాలగ్రామం ) తుంగభద్ర నదీ తీరం







## చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్,న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం రూ. 50వేలు విరాళాన్ని కడప జిల్లా గుండ్లకుంట గ్రామ వాస్తవ్యులు గోరిగె పాపయ్య వారి ధర్మపత్ని చెన్నమ్మ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.50వేల విరాళాన్ని ఆలయ డెవలప్‌కమిటీ ఛైర్మెన్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రైతు సంబర సభ ఏర్పాట్ల పై ఎమ్మెల్యే కోట్ల పర్యవేక్షణ

**డోన్, మేజర్‌న్యూస్:** ఈనెల 13వ తేదిన నిర్వహించబడనున్న రైతు సంబర సభ ఏర్పాట్లపై డోన్ మార్కెట్‌యార్డులో రైతులు, సంబందిత అధికారులతో డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి సోమవారం పర్యవేక్షించి, సమావేశం నిర్వహించారు. అనంతరం సభ ప్రాంగణంలో పార్కింగ్, భోజన సదుపాయాలు, ఇతర సౌకర్యాలపై ప్రత్యక్షంగా పరిశీలన జరిపి, సమగ్ర ఏర్పాట్లు ఉండేలా సూచనలు అందించారు.



# ప్రతి అర్జీని పరిష్కరించాలి – ఎమ్మెల్యే గిత్త


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయసూర్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను ఆకస్మికంగా పరిశీలించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. విద్యుత్ శాఖ అధికారులు సక్రమంగా పని చేయడం లేదని స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మండల, జిల్లా కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఇచ్చిన వినతులను పరిష్కరించకుండా అలస్యం చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సిసి రహదారుల నిర్మాణానికై ప్రతిపాదనలు సిద్ధం చేసి తమకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన సీతాగాంధర్ యాదవ్, నూనె ఈశ్వరమ్మ మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారపు రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ లింగస్వామి గౌడు, నాంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్, మోహన్, అమర్నాథ్ యాదవ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీక్రెట్ ప్రెస్‌మీట్ అంతర్యం ఏమిటీ..?

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో ఉన్నాయి. అయితే కొంతమందితో మాత్రమే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సీక్రెట్‌గా ప్రెస్‌మీట్ పెట్టాల్సిన విషయంపై అంతర్యం ఏమిటో, ప్రెస్‌మీట్ ఉందని మీడియాకు సమాచారం అందిస్తున్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారికే తెలియాలి. కొంతమంది పాత్రికేయులకు వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టి ప్రెస్‌మీట్ ఉందని చెప్పడం..మరి కొందరికి మెసేజ్ పెట్టకపోవడంపై వివక్షత ఏమిటని పాత్రికేయులు ప్రశ్నిస్తున్నారు. ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నా పట్టించకోకపోతే ఆ శాఖలో వ్యక్తిగతంగా మెసేజ్‌లు పెట్టి సమాచారం అందిస్తున్నారని బహిరంగా చర్చించుకుంటున్నారు. ఇటువంటి తారతమ్యం ఆలోచన కలిగిన అధికారికి పత్రికలకు సమాచారం అందివ్వమని సంబంధిత శాఖ ఉన్నతాధికారి అధికారం ఇవ్వడం సమంజసమా...కాదో.. కాస్త ఆలోచించాలి. ఇష్టానుసారంగా డిఎం అండ్‌హెచ్ఓ ప్రింట్ మీడియా, కర్నూలు డిఎంహెచ్ఓ మీడియా పేరుతో గ్రూపులు క్రియేట్ చేసి కొందరిని మాత్రమే ఆ గ్రూప్‌లో యాడ్ చేశారు. ఈ ప్రెస్‌మీట్ విషయంపై మిగతా పాత్రికేయులకు ప్రెస్‌మీట్ ఉందని తెలియపోవడంతో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఎందుకని మీడియా పట్ల అధికారులు తారతమ్యం వహిస్తున్నారో మీడియాకు సమాచారం అందించే డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి విజ్ఞతకే వదిలేయాల్సిందే.



కర్నూలు డిఎంహెచ్ఓ మీడియా గ్రూప్‌లో ప్రెస్‌మీట్ సమాచారం

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో రెండు బస్సులు ఢీ

**ఏడు మందికి స్వల్ప గాయాలు.. భారీగా ట్రాఫిక్ జాం**

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం ఘాట్ రోడ్ లో సోమవారం ఉదయం రెండు బస్సులు ఢీకొన్నాయి. ఆత్మకూర్ డిపోకు చెందిన బస్సు,శ్రీశైలం నుంచి నూజీవీడు వెళుతున్న రెండు ఏపీఎస్ఆర్టీసీ బస్సులు తుమ్మలబైలు గిరిజన గూడెం వద్ద ప్రమాదవశాత్తు ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ఘటనలో ఏడు మందికి స్వల్ప గాయాలు అయినట్లు దోర్నాల ఎస్ఐ మహేష్ తెలిపారు.కాగా బస్సు ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ కాలు ఇరుక్కోవడంతో అతికష్టం మీద ప్రయాణికులే అతన్ని బయటకు తీశారు.

**ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జాం..ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు :** దోర్నాల–శ్రీశైలం ఘాట్ రోడ్లో జరిగిన రెండు బస్సుల ఢీ ఘటనతో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.దీంతో ప్రయాణికులకు గంటల తరబడి ఇబ్బందులు తప్పలేదు. రోడ్డుకు అడ్డంగా రెండు బస్సులు నిలిచిపోవడంతో ఇతర వాహనాలు వెళ్ళేందుకు అవకాశం లేకపోవడంతో వాహన రాకపోకలు స్తంభించాయి. దోర్నాల పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్రేన్ సహాయంతో బస్సులు తొలగించి రెండు గంటలు పైగా శ్రమించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.



## మహిళల రక్షణకై అవగాహన సదస్సు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు చైల్డ్ అండ్ ఉమెన్స్ సేఫ్టీ నోడల్ ఆఫీసర్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు సూచనలతో మహిళా పోలీసు స్టేషన్ సిఐ జయరాములు ఆధ్వర్యంలో పట్టణంలోని నారాయణ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామకృష్ణా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలల్లో శక్తి టీంల ద్వారా ఆత్మరక్షణకై అవగాహన కల్పించారు. మహిళల్లో ఆత్మస్థైర్యం నింపడమే ముఖ్య ఉద్దేశమని పోలీసులు అన్నారు. బాలికలు, మహిళలు భద్రతకు సంబంధించిన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. స్వీయ రక్షణ పద్ధతులను తెలుసుకోవడం అవసరమని అన్నారు.


అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## శ్రీ ఆచార్య జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్ :** నగరంలోని అజ్వా ఫంక్షన్ హాల్‌లో సోమవారం శ్రీ ఆచార్య జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులను ఆనందోత్సాహంతో ఆహ్వానించారు. ఈ వేడుకలకు డాక్టర్ అనంత శర్మ, న్యూరో సర్జన్ డాక్టర్ సుస్మిత, డాక్టర్ ప్రసాద్, ఆర్థో పెడిక్స్ సర్జన్ రవీంద్ర నాథ్ శర్మ, డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.


నృత్యం చేస్తున్న విద్యార్థులు

## ఘనంగా మార్కెండేయ స్వామివారి రథోత్సవం

**కోసిగి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కోసిగిలో వెలసిన శ్రీమార్కెండేయ స్వామి రథోత్సవం సోమవారం కన్నుల పండుగగా జరిగింది. శ్రావణమాసం సందర్భంగా శ్రీమార్కెండేయస్వామి మహోత్సవాలు పద్మశాలి కులస్తుల బాంధవుల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ పూజ కార్యక్రమాలను మూడురోజులపాటు నిర్వహించారు. శనివారం నుండి సోమవారం వరకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం స్వామివారి రథోత్సవంను మేళతాళాలతో, కళశాలతో ఎద్దులబండిపై పురవీధులగుండా ఊరేగింపుగా తీసుకెళ్ళి మళ్ళీ గుడిదగ్గరికి చేర్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. నేటితో మార్కెండేయస్వామివారి ఉత్సవాలు ముగిశాయి.


కలశాలతో ఊరేగింపుగా వెళుతున్న మహిళలు

## కుడా అనుమతులు తప్పనిసరి

**– మేజర్ గ్రామ పంచాయితీ ఈఓ శివకుమార్‌గౌడ్**



**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** కుడా అప్రూవల్ లేని ప్లాట్లను కొనకూడదని, అథరైజ్డ్ లేఔట్‌లోని ప్లాట్లు మాత్రమే కొనుగోలు చేయాలని ప్యాపిలి మేజర్ గ్రామ పంచాయితీ ఈఓ శివకుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ అన్ అథరైజ్డ్ లేఔట్లలో ప్లాట్లు కొన్నవారు, 30-6-2025 ముందు రిజిష్టర్ అయి ఉన్నవారు లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) కింద ప్లాట్లు రెగ్యులైజేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకొనవలసిన పోర్టల్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే ఓపెన్ స్పేస్ కింద చెలించే 14శాతం ఫీజుపై 50శాతం రాయితీ ఉంటుందన్నారు. ఇకపై బిల్డింగ్ అప్రూవల్స్ అన్ని కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవలయునని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి సంబంధిత లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్, కుడా వారిని సంప్రదించాలని కోరారు.

## తల్లిని చంపిన ముద్దాయి అరెస్టు



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మద్యం మత్తులో తల్లిని చంపిన రుద్రాక్షాల జమ్మన్న అనే ముద్దాయిని అరెస్టు చేసినట్లు త్రీటౌన్ సిఐ పెనుకొండ శేషయ్య తెలిపారు. సోమవారం స్థానిక 3వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత శుక్రవారం తెల్లవారుజామున మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వనందుకు అప్పటికే మద్యం సేవించి ఉన్న జమ్మన్న మద్యం మత్తులో తల్లి రుద్రాక్షాల ఎల్లమ్మ నోరు, ముక్కు మూసి ఊపిరి ఆడకుండ చంపినట్లు తెలిపారు. రుద్రాక్షాల జమ్మన్న సోమవారం బుధవార పేటలోని 39వ సచివాలయం విఆర్ఓ దినేష్ ద్వారా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి లొంగిపోయినట్లు తెలిపారు. ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గిడ్డయ్య, హెడ్‌కానిస్టేబుల్ సుంకన్న పాల్గొన్నారు.

## వైభవంగా ఉమామహేశ్వరుల పల్లకి సేవ

**బనగానపల్లెరూరల్,న్యూస్ :** ఎర్రమల్ల కొండల్లో వెలిసిన ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవ స్థానం నందు సోమవారం సందర్భంగా స్వామి అమ్మవార్లకు పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. స్వామి వారు ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో అలంకరించి పల్లకిలో కూర్చో బెట్టి ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి పాండు రంగారెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వరెడ్డి దంపతులు , యాగంటిపల్లె మౌళీశ్వర రెడ్డి,ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టిమిద్దె కూలి చనిపోయిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**– కలెక్టర్ చేతుల మీదుగా మెగా చెక్కు బాధితులకు అందజేత**



నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ : చాగలమర్రి మడలం చిన్నవంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి మట్టిమిద్దె కూలి అక్కడికక్కడే మృతి చెందిన నలుగురు కుటుంబ సభ్యులకు సోమవారం పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా రూ.4.50 లక్షల మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో 2024 ఆగస్టు 2వ తేదీ భారీ వర్షం వల్ల మట్టిమిద్దె కూలి తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డితో పాటు భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు పవిత్ర, గురులక్ష్మి అనే నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా తల్లపురెడ్డి గురుశేఖర్‌రెడ్డి రెండవ కుమార్తె ప్రసన్న ప్రొద్దుటూరులోని ప్రభుత్వ హాస్టల్‌లో చదువుతూ ఉండటంతో ప్రమాదం నుంచి బయటపడింది. కుటుంబ సభ్యులందరూ మృతి చెందడంతో దిక్కులేని ప్రసన్నకు కానగూడూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ పీఎంఎస్‌బీవై వారు రూ.2 లక్షలు, పీఎంజెజెవై నుంచి రూ.2 లక్షలు, క్రాప్‌లోన్ యాక్సిడెంటల్ భీమాకు సంబంధించి రూ.50 వేలు మొత్తం రూ.4.50 లక్షల చెక్కును విద్యార్థి ప్రసన్న, విద్యార్థి అవ్వ ఆవుల రామసుబ్బమ్మలకు కలెక్టర్ అందజేశారు. ప్రసన్నకు ఆర్థిక సహాయం అందజేయడంలో కృషి చేసిన ఆళ్ళగడ్డ ఆంధ్ర అక్షరాస్యత కేంద్రం వారికి కలెక్టర్ అభినందించారు. ప్రసన్న, ఆమె అవ్వ రామసుబ్బమ్మలు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# బడికి వెళ్లాలంటే.. వాగు దాటాల్సిందే..!



ఎద్దుల బండిపై పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** నాలుగు అక్షరాలు నేర్చుకోవడానికి బడికి వెళ్లాలంటే వాగు దాటి వెళ్లాల్సిందే. విడి రోజుల్లో ఏదోవిధంగా పాఠశాలకు చేరుకున్నా వర్షాకాలం వస్తే విద్యార్థులు నరకయాతన పడాల్సిందే. ఇది మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో విద్యార్థుల పరిస్థితి. ఉప్పలపాడు గ్రామంలోని ఒకటి నుండి 10వ తరగతి వరకు ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ఊరు బయట ఉయ్యాలవాడ వైపు వెళ్లే రోడ్డుకు ఉంది. దీంతో 1నుండి 5వ తరగతి చదువుతున్న దాదాపు 130మంది విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను బడికి పంపందేకు భయం భయంతో పంపుతున్నామని అంటున్నారు. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్ నందు కొత్త బిల్డింగులు సాంక్షన్ చేయించి 1నుండి 5వరకు విద్యార్థులు అక్కడే చదువుకునేలా చూడాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. గత రాత్రి కురిసిన వర్షానికి నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే వాగు దాటడానికి ఎద్దుల బండ్లు, తల్లిదండ్రుల సహాయంతో దాటి వెళ్లే పరిస్థితి నెలకొంది. ఈ విషయం గతంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని గ్రామ సర్పంచ్ అయ్యస్వామి తెలిపారు.



నీటిలో నడుచుకుంటూ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌లు అన్నారు. సోమవారం సీఐటీయు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ రాజకుమారి గణియాకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏసురత్నం, లక్ష్మణ్‌లు మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్నత చదువులు చదువుకున్న యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అనేక మంది వ్యవసాయం లాభసాటి లేక ప్రైవేటు ఫైనాన్స్‌ల వద్ద, బ్యాంకుల్లో అప్పులు, లోన్లు తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి ప్రతి నెల ఈఎంఐలు చెల్లిస్తూ కుటుంబాలను పోషించుకుంటు న్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే ఆటో డ్రైవర్లకు బాడుగలు తగ్గి ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతింటుందని అన్నారు. ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి రూ.25 వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నాగరాజు, ఎల్లా సుబ్బుడు, నాగేంద్ర, సురేష్, గంగయ్య, బాలు, ఓబులేసు, స్వామన్న, 100 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న సీఐటీయు, ఆటో యూనియన్ నాయకులు

# వెలుగోడు లోతట్టు ప్రాంతాలు జలమయం

## – పొంగిన వాగులు, వంకలు
## – నిలిచిన రాకపోకలు



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు మండలంలో ఆదివారం రాత్రి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. రెవెన్యూ కార్యాలయం రికార్డుల ప్రకారం 118.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు తెలిపారు. వెలుగోడు పట్టణంలోని ఊట కాలువ పొంగి ప్రవహించడంతో జమ్మినగర్ తాండాకు రాకపోకలు నిలిచిపోయాయి. ఊటకాలువలో నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో జమ్మినగర్ తాండా వాసులు, ప్రజలు, రైతులు, స్కూల్‌కు వెళ్ళే విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారు. కాలేజీ బైపాస్ రోడ్డుపై వర్షపు నీరు ప్రవహించడంతో వాగును తలపిస్తోంది. రాళ్ళ వాగు ఆక్రమణకు గురి కావడంతో నీరు పోవడానికి ఆస్కారం లేక కాలనీలలోకి నీళ్ళు చేరాయి. వెలుగోడు మండలం రేగడగూడూరు గ్రామంలో చిన్న పాటి వర్షానికి ఎస్సీ కాలనీలోని ఎంపీపీ స్పెషల్ స్కూల్‌లోకి, అంగన్‌వాడీ స్కూల్‌లోకి నీరు ప్రవేశించడంతో పిల్లలు స్కూల్‌కు వెళ్ళడానికి చాలా ఇబ్బందికరంగా మారింది. కాలనీలో వర్షపునీరు వెళ్ళేందుకు సైడ్ కాలువలు లేక, మెయిన్ కాలువ సరిగ్గా లేకపోవడంతో వర్షపు నీరు బయటకు పోవడానికి ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాలనీలోని సైడ్ కాలువను, మెయన్ కాలువను త్వరితగతిన బాగు చేసి కాలనీలోకి, స్కూల్‌లోకి నీళ్ళు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వెలుగోడులో పల్లెవనం పార్క్ ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి జలమయమైంది. వెలుగోడు –వేల్పనూరు గ్రామాల మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న మంచినీళ్ళ వాగు పొంగి ప్రవహిస్తుండటంతో సోమవారం ఉదయం రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జమ్మినగర్ తాండా వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న ఊటవాగు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఖరీఫ్ సీజన్‌లో వర్షాకాలం చాలా రోజుల తరువాత ఇలాంటి వర్షం కురువడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పంట పొలాలన్ని జలమయమయ్యాయి. గ్రామ పంచాయతీ ఈవో నరేంద్ర ఆధ్వర్యంలో సిబ్బంది లోతట్టు ప్రాంతాలలోని కాలువలను శుభ్రం చేశారు. జమ్మినగర్ వాసుల విజ్ఞప్తిపై తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి ఊటకాలువ ఉధృతిని తగ్గించడానికి పూడికతీత పనులను ప్లొక్లెన్‌తో చేపట్టారు.

# ప్రజా ఫిర్యాదులకు చట్టపరంగా న్యాయం చేస్తాం

### :– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



ప్రజా ఫిర్యాదులు తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదులను విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామనిజిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు.. జిల్లా ఎస్పీ నగరంలోని కొత్తపేటలోని కర్నూలు టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్పి క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 81ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

# విచారణ జరిపి ఫిర్యాదిదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

### – ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తామని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 83 ఫిర్యాదులు వచ్చాయి. ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదులను విచారణ చేపట్టి గడువులోగా పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, పొలం తగాదాలు, తదితర ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటిని ఫిల్టర్ చేసి వీధులకు సరఫరా చేయండి

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మేజర్ గ్రామంలో మంచినీటిని ఫిల్టర్ చేసి కొళాయిలకు సరఫరా చేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.సోమవారం 5వ వార్డులోని కుమ్మరి వీధిలో కోళాయిలకు నీటిని సరఫరా చేశారు.నీటిని వడబోసి పట్టుకుంటే ఇసుక,మట్టి వస్తుందని ప్రజలు వాపోయారు.దిగువ కాలువ నుండి నీటిని నేరుగా సరఫరా చేయడం వల్లా నీరు ఈ విధంగా వస్తుందని కలుసిషిత నీటిని తాగితే అనారోగ్యానికి గురవుతామని వీధి వాసులు చెప్పారు.వెంటనే అధికారులు స్పందించి మంచినీటిని ఫిల్టర్ చేసి సరఫరా చేయాలని ప్రజలు కోరారు.ఈ విషయంపై గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్‌ను సంప్రదిస్తే వాటర్ మ్యాన్‌తో విచారిస్తామన్నారు.



కోళాయి ద్వార వచ్చే నీటిలో ఇసుక వస్తున్న దృశ్యం

# ప్రతి ఇంటా మువ్వెన్నల జెండా ఎగరాలి

### – హర్ ఘర్ తిరంగా మహోత్సవంలో
### పింగలి వెంకయ్య సేవలు స్మరించిన కలెక్టర్, ఎమ్మెల్సీ




కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** దేశ ఐక్యతకు చిహ్నా మైన జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగరాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటో రియంలో జరిగిన హర్ ఘర్ తిరంగా మహోత్సవంలో ఆయన ఈ పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఎమ్మెల్సీ బిటి నాయుడు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం, ప్రాణత్యాగం వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని వారి త్యాగాలను స్మరించుకునే ఉద్దేశంతోనే ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని చేపట్టాయని తెలిపారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య సేవలను వివరించారు. ఎమ్మెల్సీ బిటీ నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో భారతీయుల ఏకతను, త్యాగాలను ప్రస్తావిస్తూ జాతీయ జెండా ఎగరవేయడం దేశభక్తి ప్రదర్శన అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, కర్నూలు మున్సిపల్ కమీషనర్ విశ్వనాథ్, జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, సిపిఓ హిమ ప్రభాకర్‌రాజు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సెట్కూరు సిఈఓ వేణుగోపాల్, ఐసిడిఎస్ పిడి విజయ, డిఆర్‌డిఏ పిడి రమణరెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.